క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

శెట్టూరు: మండలంలోని కై రేవు గ్రామంలో మంత్రి ఉషశ్రీచరణ్ మంగళవారం పర్యటించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ శివన్న యాదవ్, జెడ్పీటీసీ మంజునాథ, సచివాలయ కన్వీనర్ తిమ్మరాజు సోమవారం తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్బీకే భవనాలను మంత్రి ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మహిళకు చెక్కు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం రూరల్: నియోజకవర్గంలోని కంబదూరు, బ్రహ్మసముద్రం మండలాలకు చెందిన యాలేటి భాగ్యమ్మ, తగ్గుపర్తి రవి అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. వీరు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఆర్థిక సాయం మంజూరైంది. సోమవారం స్థానిక మంత్రి కార్యాలయంలో మంత్రి కేవీ ఉషాశ్రీ చరణ్ బాధితులు యాలేటి భాగ్యమ్మకు రూ. 70,000, తగ్గుపర్తి రవికి రూ.2,70,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.

సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం



మంత్రిని ఆహ్వానిస్తున్న ఎంపీపీ, పార్టీ నేతలు

కూడేరు: శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్‌ను కళ్యాణదుర్గంలో సోమవారం ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, నేతలు తుప్పటి హరీష్, శంకరయ్య, హనుమంత రెడ్డి కలిశారు. మండలంలోని తిమ్మాపురం-పి.నారాయణపురం గ్రామాల మధ్య రూ.3.5 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి రావాలని వారు ఆహ్వానించారు. అందుకు ఆమె అంగీకరించారు.ఈ నెల 27న సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం ఉంటుందని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నేతృత్వంలో సాగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీనేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించండి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఆర్డీఓ రాణి సుస్మిత

కళ్యాణదుర్గం: 'స్పందన'కు వచ్చే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులు చొరవ చూపాలని ఆర్డీఓ రాణి సుస్మిత సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఫిర్యాదులను స్వీకరించారు. తహసీల్దార్లకు ఫిర్యాదులను పంపి, క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, హౌసింగ్, ఫారెస్ట్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఇంటర్వ్యూలు

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల-1, ఆవులదట్ల-2, నాగిరెడ్డి పల్లిలో 1 చొప్పున ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య సోమవారం తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల్లోపు హాజరు కావాలన్నారు.

బాలల చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి సుభాన్

కళ్యాణదుర్గం: విద్యార్థులు బాలల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సుభాన్ సూచించారు. స్థానిక గోల్డెన్ బెల్స్ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ 1954లో ఐక్య రాజ్యసమితి నవంబర్ 20న అంతర్జాతీయ బాలల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. పిల్లలకు విద్య, వైద్యం, ఆహారం వంటి హక్కులను ప్రపంచ వ్యాప్తంగా అమలు చేయాలని సూచించిందన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ జిన్స్, ఎస్‌ఐ యువరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేంద్ర, న్యాయవాదులు , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

- దగాకోరు చంద్రబాబును నమ్మితే సంక్షేమానికి తిలోదకాలే
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంటౌన్: సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: సచివాలయం-5 పరిధిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గంటౌన్: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అపద్దాలు, మోసం, అవినీతిలో ఆరితేరిన చంద్రబాబును నమ్మితే సంక్షేమ పథకాలను దూరం చేసుకోవాల్సి వస్తుందనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. సోమవారం పట్టణంలోని 7వ సచివాలయ పరిధిలోని 4, 17 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విప్ ప్రారంభించారు. తొలుత కొలిమివీధిలోని 7వ సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డు ప్రారంభించారు. అనంతరం సచివాలయ సమీపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, 4, 17వ వార్డు కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, సాబిరాబీతో కలిసి కలసి విప్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు శారదమ్మ, గౌని లావణ్య, పద్మజ, పొరాళ్ల గోవిందరాజులు, షబ్బీర్, డిష్ గోవిందు, ఫకృద్దీన్, బండి అజయ్, పైతోట సంజీవప్ప, మంజునాథ, దేవరాజు, వన్నూరుస్వామి, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, మాజీ కౌన్సిలర్ వసంత రాజులు, సచివాలయాల కన్వీనర్ బుజ్జి, వార్డు ఇన్‌చార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చూసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సచివాలయం-5లో ఏపీ వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. బళ్లారి జాతీయరహదారి వద్ద ఉన్న ఆంజినేయస్వామి ఆలయం వద్ద పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించి భారీ ర్యాలీగా సచివాలయం-5కు చేరుకుని సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎంబీసీ కార్పోరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వ మాట్లాడుతూ 5వ సచివాలయం పరిధిలో 5000 మంది లబ్దిదారులకు రూ.8 కోట్ల వరకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఇన్‌చార్జ్‌లు రామిరెడ్డి, శర్మాస్‌వలి, జోగి విజయ్‌కుమార్, జోగి భీమా, జోగి హనమంతు, సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరంబాషా, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, ఎంపీటీసీ దొకారి మంజుల, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, ఈఓఆర్డీ చంద్రమౌళి, ఈఓ గౌస్‌సాహెబ్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాటు శీర్పి చెరువుకు హంద్రీనీవా నీరందించాం

బెళుగుప్ప: పార్టీలకు అతీతంగా శీర్పి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, మంచిని గుర్తించి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. మండలంలోని శీర్పి గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి అశోక్ అధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమ బోర్డును మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ హయంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోయినా, ఈనాలుగేళ్లలోనే రూ.45 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. భూగర్భ జలాలు అడిగంటిన తరుణంలో శీర్పి చెరువుకు జీవం పోస్తు హంద్రీనీవా జలాలను నాలుగేళ్లుగా అందిస్తున్నామన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, బెళుగుప్ప, ఆవులెన్న సహకార బ్యాంకు అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, స్థానిక నాయకులు రాధాకృష్ణరెడ్డి, ద్రాక్షయణమ్మ, దాసు, శేఖర్, గోపాల్, బాబు, శంకర్‌రెడ్డి, పెద్దన్న, రామకృష్ణ పాల్గొన్నారు.



బెళుగుప్ప మండలం శీర్పిలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కంబదూరు: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కూడేరు: ఇప్పేరులో ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎంపీపీ నారాయణరెడ్డి, నేతలు

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

కంబదూరు: గతంలో ఏ ప్రభుత్వమూ చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారని, ఆయనను మరోసారి ఆదరించాలని రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ సూచించారు. సోమవారం మండలంలోని మర్రిమాకులపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు పార్టీ జెండాను, సంక్షేమ పథకాల వివరాల బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామప్ప, గోవిందప్ప, మూర్తి, బయన్న, నాగన్నగౌడ్, తిమ్మరాయుడు, శంకరప్ప, చినన్న, రవి, దిలీప్, వలంటీర్లు నాగరాజు, రఘు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: డి హీరేహాళ్ మండలం కాదలూరు, గుమ్మఘట్ట మండలం గోనబావిలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు లీలావతి, రాజేష్, పార్టీ ముఖ్య నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్లు ఎం. వన్నూర్‌స్వామి, గౌని కాంతారెడ్డి మాట్లాడారు.. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, ఎంపీటీసీలు కల్యం సురేష్, వడ్డే గోవిందు, కో-ఆప్షన్ సభ్యుడు హబీబుల్లా, సర్పంచులు మల్లికార్జున, రుద్రేష్, కేపీదొడ్డి రమేష్, సిద్దప్ప, డీలర్లు రామాంజనేయులు, యల్లప్ప, వడ్డే వన్నూరప్ప, నాయకులు సింగాడి జగదీష్, తొండ వెంకటేశులు, ప్రకాష్‌రెడ్డి, గంగిరెడ్డి, గంగప్ప, నల్లబండ్ల వన్నూరప్ప, పులకుర్తి చంద్ర, వెంకటేశ్‌రెడ్డి, సురేష్‌యాదవ్, నాగయ్య, సింగాడి మంజునాథ, 75 వీరాపురం ఎర్రిస్వామి, గుమ్మఘట్ట చిత్రశేఖరప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లి లో వైపీపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ తలారి గోవిందప్ప, నాయకులు హనుమంతరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, అనంతరాజు, రాజప్ప, రామాంజనేయులు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున సర్పంచ్ గంగమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ మురారి, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, కదరంపల్లి బొజ్జప్ప, ముక్కణ్ణ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోయలపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నాయకులు హనుమంత్, జయపాల్‌రెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని ఇప్పేరులో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో ప్రెసిడెంట్ గంగాధర్, నేతలు తిమ్మారెడ్డి, ధనుంజయ్య, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని గంజికుంట గ్రామ సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, సర్పంచు పీపీ జయేంద్రరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, సచివాలయ కన్వీనర్లు రామాంజనేయులు, సుధా కర్, బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, గ్రామ కార్యదర్శి భీమాంజనేయ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని పులచెర్ల గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, సర్పంచు బోయ రవి పాల్గొన్నారు.

ఆస్పత్రి భవన నిర్మాణం వేగవంతం చేయండి



ఆస్పత్రి వద్ద ఈఈతో పనులపై చర్చిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. సోమవారం సాయంత్రం ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ మెహబూబ్‌తో కలసి పనులను పరిశీలించారు. విప్ మాట్లాడుతూ విద్య, వైద్యానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేస్తున్నారన్నారన్నారు. రాయదుర్గంలో వంద పడకల ఆస్పత్రిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చి మరింత మెరుగైన వైద్యాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఏపీ హౌసింగ్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాపు కృషి వల్లే హెచ్చెల్సీకి అదనపు టీఎంసీ



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి

కణేకల్లు: జిల్లా ప్రజలకు తాగునీటితోపాటు హెచ్చెల్సీ ఆయకట్టు రైతులకు అవసరమైన సాగునీటి కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఎంతో కృషి చేశారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 10కి హెచ్చెల్సీ నీటివాటా పూర్తయిందన్నారు. మరో 15 రోజులైనా ఆయకట్టుకు నీరిచ్చేలా చూడాలని కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల రైతులు విజ్ఞప్తి చేయడంతో విప్ కాపు స్పందించి జిల్లా హెచ్చెల్సీ అధికారులతో పాటు టీబీ బోర్డు కార్యదర్శి, అక్కడి అధికారులతో మాట్లాడి అదనంగా మరో టీఎంసీ విడుదల చేయించారన్నారు. జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, నాయకులు లోకేష్‌గౌడ్, రామలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఆ శాఖ డీడీ, జిల్లా కార్యదర్శి

ఉరవకొండ/కూడేరు/కళ్యాణదుర్గం రూరల్/శెట్టూరు/కంబదూరు/కుందుర్పి/బెళుగుప్ప/కణేకల్లు/వజ్రకరూరు: విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి సూచించారు. ఉరవకొండ ప్రధాన గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. లైబ్రేరియన్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీడీతో పాటు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వారం రోజుల నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అలతాగే కూడేరు,కళ్యాణదుర్గం రూరల్, శెట్టూరు, కంబదూరు, కుందుర్పి, బెళుగుప్ప,కణేకల్లు, వజ్రకరూరు మండల కేంద్రాల్లో వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

సీఎం జగన్ నిర్ణయం చరిత్రాత్మకం



మాట్లాడుతున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

ఉరవకొండ: ప్రైవేట్ పాఠశాలలకు ఉపయోగపడేలా జీఓ 38ని మూడు సంవత్సరాల నుంచి ఎనిమిది సంవత్సరాలకు పెంచుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయమని నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక వాణీ విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధి రఘురాములు, సభ్యులు నిజాముద్దీన్, గోవర్ధన్‌చౌదరి, కిరణ్‌కుమార్, కిరణ్ మాట్లాడారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీఓ 90 ప్రకారం మూడు సంవత్సరాలు ముందు ఇచ్చిన వారికి ఎనిమిది సంవత్సరాలు పాటు రెన్యూవల్ ఆఫ్ రికగ్నిషన్ కొనసాగించడం హర్షణీయమన్నారు. అలాగే ఫైల్స్ ఆన్‌లైన్‌లో లేకుండా ఆఫ్‌లైన్‌లో చేయడంతో పాటు రెన్యూవల్ గడువును అక్టోబర్ 31 నుంచి డిసెంబర్ 31 వరకూ పెంచారన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌కు అనుకూలంగా జీఓ విడుదల కావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీలు రామచంద్రరెడ్డి, కల్పలత, చంద్రశేఖర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షుడు శివలింగప్ప అధ్వర్యంలో సోమవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి కళ్యాణదుర్గం సబ్‌డివిజనల్ జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, సీఈఓ నారాయణస్వామి, సభ్యులు తిమ్మారెడ్డి, నారాయణస్వామి హాజరయ్యారు. అధ్యక్షుడు మాట్లాడుతూ బెళుగుప్ప సొసైటీ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఈ ఏడాది రూ.6.5 కోట్ల లావాదేవిలు నిర్వహించామని, రూ.5.80 కోట్లు పంట రుణాలు అందించామన్నారు. డీగ్రేడ్‌లో ఉన్న సొసైటీని ఏ గ్రేడ్‌లోకి తీసుకొచ్చామన్నారు.

భూ సర్వే వేగవంతం చేయండి

కుందుర్పి: మండలంలో జగనన్న శాశ్వత భూ సర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ విజయకుమారి సూచించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జగనన్న భూ సర్వే భూ హక్కు సర్వేకు సంబంధించి డీటీలు, సర్వేయర్లు, వీఆర్‌ఓలు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎస్.మల్లాపురం, బెస్తరపల్లి రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తయిందన్నారు. జంబుగుంపల, నిజవల్లి, అప్పిలేపల్లి రెవెన్యూ గ్రామాల్లో 70 శాతం సర్వే పూర్తి చేసినట్లు సర్వే డీటీ కుళ్లాయప్ప తెలిపారు. డిసెంబరు ఆఖరులోగా సర్వే పూర్తి చేసిన రైతులకు భూహక్కు పత్రాలు అందజేయాలని తహసీల్దార్ సూచించారు.

సంక్షిప్త సమాచారం

ధర్మప్రచార వారోత్సవాల్లో ప్రత్యేక భజన

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ధర్మప్రచార వారోత్సవాల్లో రెండో రోజు సోమవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో జిల్లా నలమూలల నుంచి తరలివచ్చిన కళాకారుల చేత ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామికి విశేష పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకుడు ద్వారకానాథచార్యులు, ఈఓ విజయ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీలో తగ్గిన నీటిమట్టం

బొమ్మనహాళ్: తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్రా వచ్చే హెచ్చెల్సీ (ఎగువ కాలువ)కి వస్తున్న సాగు, తాగునీరు ఆంధ్రా సరిహద్దులోని 105వ కిలోమీటర్ వద్ద తగ్గుముఖం పట్టాయి. సోమవారం 1,600 క్యూసెక్కులు వస్తున్నట్లు కణేకల్లు సబ్ డివిజన్ హెచ్చెల్సీ డీఈఈ మద్దిలేటి తెలిపారు. జలాశయం నుంచి హెచ్చెల్సీకి వచ్చే నీటిని మంగళవారం బంద్ చేసే అవకాశం ఉందన్నారు. నీరు బంద్ అయితే ఆలస్యంగా వేసుకున్న పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశు వైద్య శిబిరానికి స్పందన

కూడేరు: మండలంలోని పి.నాగిరెడ్డిపల్లిలో సోమవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గర్భకోశ చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ సుధాకర్ పశువుకు వైద్య పరీక్షలు నిర్వహించి , సీజనల్ వ్యాధుల గురించి వివరించారు.కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీనివాసులు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

ఎంపీపీకి సన్మానం

ఉరవకొండ: ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన వెలిగొండ నరసింహులును సోమవారం ఎంపీపీ చాంబర్‌లో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు సత్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు సింగాడి తిప్పయ్య అధ్వర్యంలో ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, ఓబన్న, నరసింహులు, తలా రిగోపాల్, లోకేష్, ఆదినారాయణ తదితరులు ఎంపీపీని సన్మానించారు.

వాహనాల వేలంతో రూ.87,320 ఆదాయం

రాయదుర్గం: రాయదుర్గం సెబ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 10 ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించినట్లు సీఐ జయనాథ్‌రెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ తెలిపారు. వాటి విలువ రూ.64 వేలు కాగా, వేలం ద్వారా రూ.87,320 వేలు ఆదాయం సమకూరిందన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం: కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం రవాణా చేస్తూ రాయదుర్గం మండలం జుంజురంపల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి సోమవారం తెలిపారు. వారి నుంచి 13 కేసుల (1248) టెట్రా పాకెట్లతో పాటు బొలేరో వాహనం, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సోమవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి, వైద్యసిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉరవకొండ మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్ ఆదేశాలతో పారిశుధ్య సిబ్బంది ఫాగింగ్, మురికి కాలువలు శుభ్రం చేయించారు. ప్రిన్సిపాల్ సునీత, లైబ్రేరియన్ కుళ్లాయమ్మ పాల్గొన్నారు.

తక్షణసాయం అందజేత

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వాచ్‌మెన్ దాసరి నరసింహులు మృతి చెందాడు. సోమవారం జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీటీసీ నాగలక్ష్మి మృతుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. మిగతా రూ.90 వేలు నామినీ బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. వైస్ సర్పంచ్ కొల్లప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలి

బొమ్మనహాళ్: ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారిణీ శ్రీలక్ష్మి, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాల, ఆర్టీటీ పాఠశాలలో రిడ్స్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్యలక్ష్మీ, రిడ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు

కంబదూరు: మండలంలోని రాంపురం ఆంజనేయస్వామి నూతన దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.80 లక్షల నిధులను మంజూరు చేసింది. నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి ఉషశ్రీచరణ్‌కు సర్పంచ్ చెన్నయ్య, ఎంపీటీసీ మారెన్న నాయకులు జయసింహస్వామి, గౌరన్న, ముత్యాలు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్చెల్సీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బొమ్మనహాళ్: మండలంలోని దేవగిరి క్రాస్ సమీపంలో ఉన్న హెచ్చెల్సీ 1వ డిస్టిబ్యూటరీ బ్రాంచ్ కాలువలో గుర్తు తెలియని 45 సంవత్సరాల వ్యక్తి మృతదేహాన్ని సోమవారం ఉదయం స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. వ్యక్తి అదృశ్యం కేసుల్లో సంబంధీకులు ఎవరైనా ఉంటే బొమ్మనహాళ్ పోలీసులకు సమాచారం అందించాలని హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర కోరారు.

లారీ కింద పడి యువకుడి మృతి

రాయదుర్గం: వేగంగా దూసుకొచ్చిన లారీ కిందపడి ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... కర్ణాటకలోని రాయచూరుజిల్లా జాలహళ్లికి చెందిన నాగరాజు (28) బెంగళూరులో బేల్దారి పనులతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యక్తిగత పనిపై సోమవారం స్వగ్రామానికి లారీలో బయలుదేరాడు. డి.హీరేహాళ్ పోలీసు స్టేషన్ సమీపంలోకి చేరుకోగానే స్పీడ్ బ్రేకర్ వద్ద దిగాడు. అప్పటికే ఫుల్‌గా మద్యం మత్తులో ఉన్న నాగరాజు... బళ్లారి వైపుగా వెళ్లే లారీని ఆపి ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో వేగంగా దూసుకొచ్చిన లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ రంగడు యాదవ్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

రాయదుర్గం/టౌన్/కూడేరు/వజ్రకరూరు: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని శివాలయాలతో పాటు ప్రముఖ ఆలయాల్లో సోమవారం కార్తీక మాసోత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.



కూడేరు: జోడు లింగాల సంగమేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



రాయదుర్గంటౌన్: మార్కండేయ స్వామి ఆలయంలో దీపారాధన చేస్తున్న మహిళలు